

బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 144 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 28 -12-2024 వెల: 5/రూ -




2లో

## రాష్ట్రంలో సర్వేయర్ల కొరత!

- రాష్ట్రవ్యాప్తంగా 600కి పైగా ఖాళీలు
- సంక్రాంతిలోపు 1000 మందిని నియమిస్తామన్న మంత్రి పొంగులేటి
- ఇప్పటికీ ఖరారవని విధివిధానాలు
- 3 వారాల్లో నియామకాలు సాధ్యమేనా?

# ఆర్థిక సంస్కర్తకు అశ్రు నివాళి

- మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రపతి ముర్ము,
- ప్రధాని మోదీ తదితరుల నివాళి
- ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో నేడు
- ఉదయం 11:45కు అంత్యక్రియలు
- స్మృతి స్థలంలో స్మారక నిర్మాణం
- దేశం గొప్ప రాజనీతిజ్ఞున్ని కోల్పోయింది
- విచారం వ్యక్తం చేసిన కేంద్ర క్యాబినెట్
- భారత రాజకీయ, ఆర్థిక రంగాల్లో
- మహోన్నత వ్యక్తి.. సీడబ్ల్యూసీ నివాళి
- నేడు 'కేంద్ర' సంస్థలకు ఓపూట సెలవు

న్యూఢిల్లీ, డిసెంబరు 27: దివాలా అంచున ఉన్న దేశానికి కొత్త దిశ చూపి దశ మార్చిన ఆర్థిక మాంత్రికుడు, నిష్కళంక పాలకుడు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విశ్వవ్యాప్త అశ్రునివాళుల మధ్య శనివారం శాశ్వత స్మృతిపథానికి చేరుకోనున్నారు. ఆయన అంత్యక్రియలను శనివారం ఉదయం 11:45 గంటలకు ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో నిర్వహించనున్నట్లు కేంద్ర హెూం శాఖ ప్రకటించింది. ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు జరిపించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ

- మిగతా 2వ పేజీలో





## 31 వరకు కేటీఆర్ అరెస్టు వద్దు

- ఫార్ములా-ఈ కేసులో ఏసీబీకి హైకోర్టు ఆదేశం
- 'కేటీఆర్ అరెస్టు'పై ఇచ్చిన స్టేను రద్దు చేయాలని ఏసీబీ విజ్ఞప్తి
- కానీ మధ్యంతర ఉత్తర్వుల ఎత్తివేతకు నిరాకరించిన కోర్టు
- అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- విచారణను ఈ నెల 31కి వాయిదా వేసిన న్యాయమూర్తి

2లో

# పెంచిన కరెంట్ చార్జీలను తక్షణం రద్దు చేయాల్సిందే

- ఇప్పటికే మోపిన రూ.6,072.86 కోట్ల చార్జీల భారాన్ని వెనక్కి చెల్లించాలి
- జనవరి నుంచి మరో రూ.9,412.50 కోట్ల బాదుడును రద్దు చేయాలి
- ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను పునరుద్ధరించాలి
- ప్రభుత్వ వేధింపులు.. పోలీసుల బెదిరింపులకు వెరవకుండా ఉవ్వెత్తున ఉద్యమం
- చార్జీల భారంతో అల్లాడుతున్న ప్రజలకు మద్దతుగా నిలిచిన వైఎస్సార్‌సీపీ నేతలు
- రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నిరసన ర్యాలీలకు ఉప్పెనలా కదలివచ్చిన జనం




అమరావతి: కరెంట్ చార్జీలను పెంచబోమని... ఇంకా తగ్గిస్తామని ఎన్నికల్లో నమ్మించి అధికారంలోకి వచ్చిన ఆర్నెల్లలోనే రూ.15,485.36 కోట్ల షాకులిచ్చిన సీఎం చంద్రబాబు మోసాలపై ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున ఎగసింది. టీడీపీ కూటమి సర్కారు విద్యుత్తు చార్జీల బాదుడుపై నిరసన జ్వాలలు భగ్గుమన్నాయి. ప్రభుత్వ వేధింపులు.. పోలీసుల బెదిరింపులకు వెరవకుండా.. నయవంచన పాలనను నిరసిస్తూ కిరోసిన్

2లో

## సంక్రాంతికి ఆర్టీసీ 5 వేల ప్రత్యేక బస్సులు

- హైదరాబాద్ నుంచి ఏపీలోని పలు ప్రాంతాలకు సర్వీసులు
- మహిళా ప్రయాణికులకు సరిహద్దుల వరకే ఉచితం

2లో

## మరోసారి 'మిలియన్ వీసా' రికార్డు

భారతీయులకు పది లక్షలకు పైగా వలసేతర వీసాలు
వరుసగా రెండో ఏడాదీ టాప్‌లో భారత్
విదేశీ విద్యార్థుల ర్యాంకింగ్‌లో అగ్రస్థానం
భారత్‌లోని అమెరికా ఎంబసీ వెల్లడి

2లో



## శ్రీశైలం జలాశయం ఖాళీ!

- 862 అడుగుల్లో 112.21 టీఎంసీలకు తగ్గిన నీటి నిల్వ
- ఎడమ కేంద్రంలో యథేచ్ఛగా తెలంగాణ జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి
- దిగువన నీటి అవసరాలు లేకున్నా 35,315 క్యూసెక్కులు తరలింపు
- కృష్ణా బోర్డు ఉత్తర్వులను తుంగలో తొక్కిన తెలంగాణ జెన్‌కో
- అయినా నోరుమెదపని ఏపీ ప్రభుత్వం
- ఇలాగైతే జనవరి 15 నాటికే శ్రీశైలం ప్రాజెక్టు ఖాళీ
- అవుతుందంటున్న అధికారులు
- రాయలసీమతోపాటు తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగు, తాగునీటి కష్టాలే

2లో

# వార్షిక నేర నివేదిక వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రూపేష్







**సంగారెడ్డి అర్బన్ డిసెంబర్ 27:** సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయం లో శుక్రవారం నాడు వార్షిక నేర నివేదికపై ఎస్పీ చెన్నూరీ రూపేష్ వివరాలు వెల్లడించారు. 2024వ సంవత్సరం చాలా ప్రశాంతంగా గడిచిందని చెప్పుకొచ్చారు . సంగారెడ్డి జిల్లా పరిధిలో అన్ని పండగలు ప్రశాంతంగా ముగిసాయి. హోంగార్డ్ నుండి ఎస్సైలు , సిఐలు,సెంట్రల్ క్రైమ్ డిపార్ట్మెంటు , టాస్క్ ఫోర్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, అడిషనల్ ఎస్పీ ల వరకు అందరూ కష్టపడ్డారన్నారు. వారందరికీ అభినందలు తెలియజేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు కూడా ప్రశాంతంగా పూర్తిచేసి విజయవంతంగా పూర్తి చేశామన్నారు. జిల్లాలో 2024 సంవత్సరంలో సంగారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలో 2024 లో 7563, 2023 సంవత్సరంలో 7236 కేసులు నమోదైనాయి, గత ఏడాది 2023 తో పోలిస్తే ఈ సంవత్సరం ఐదు శాతం పెరిగిందన్నారు.55 మర్డర్ కేసులు, ఆస్తికోసం చేసిన హత్యలు 10, అపహరణ చేసి చేసినవి 88 , రేప్ కేసులు 131 నమోదయ్యాయి. హత్యలు గత ఏడాది కంటే నాలుగు శాతం పెరిగినవి. ఆస్తికోసం గత ఏడాది కంటే 100% పెరిగినవి అపహరణాలు గత ఏడాది కంటే 83% పెరిగినవి. అత్యాచారాలు గత ఏడాది కంటే 31 శాతం పెరిగినవి.ఈ సంవత్సరం సాధారణ దొంగతనాలు 639 రాత్రిపూట దొంగతనాలు 215 పగటి పూట 46 కేసులు కేసులు నమోదైనాయి, గొలుసు దొంగతనాలు 21 గా నమోదయ్యాయి.బందిపోటు దొంగతనాలు గత ఏడాదితో సమానంగా రిపోర్ట్ అయినవి అన్నారు. దోపిడీలు గత ఏడాది కంటే 112% పెరిగినాయి అన్నారు. పగటి దొంగతనాలు గత ఏడాది కంటే 16% తగ్గినయని తెలిపారు.దొంగలించ బడిన సొత్తు 7.55.31071.0/- రికవరీ 49% శాతం పెరిగింది. 2023 సంవత్సరంలో దొంగలించబడిన సొత్తు 7.03.16.705.00/- రికవరీ 26% సొత్తు రికవరీ చేయడం జరిగిందని అన్నారు. దొంగతనం కేసులో రికవరీ సొత్తు గత ఏడాదితో పోలిస్తే ఎక్కువ శాతం పెరిగింది. జీవిత ఖైదీ కేసులు 2024 లో 12 మందికి నమోదయ్యాయి. రోడ్డు ప్రమాదాలు 913 కాదా రోడ్డు ప్రమాదంలో గత ఏడాదితో పోలిస్తే మూడు శాతం పెరిగింది. రోడ్డు ప్రమాదాల లో మరణాల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 11 % తగ్గింది. వాహనాల తనిఖీల్లో కేసులు 2024 సంవత్సరంలో 194888 నమోదు చేశారు. వాటికి జరిమానాలు 7.78.47,962.00/ వాహన తనిఖీ సమయంలో జరిమానా విధించడం జరిగిందన్నారు. 2024లో వాహన తనిఖీల సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ 8676 కేసులు నమోదు చేసి 1,13,50,293/ రూపాయలు జరిమానా విధించడం జరిగింది 65 వ్యక్తులకు జైలు శిక్ష పడింది. చీటింగ్ కేసుల విషయానికొస్తే చీటింగ్ కేసులు గత ఏడాదికి పోలిస్తే 15% తగ్గినవి నమ్మకద్రోహం కేసులు గత ఏడాదికి పోలిస్తే 22 శాతం తగ్గినవి ఎలాంటి నకిలీ నోట్లు కేసులు నమోదు కాలేదు. వరకట్నం కోసం హత్యలు 0% వరకట్న వేధింపు వల్ల చనిపోయిన వారు 6 మంది ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన సంఖ్య 8 రెండవ పెళ్లిళ్లు చేసుకోవడం 5 భర్త వేధింపులు 131 స్త్రీ ల హత్యాలు 17 నమోదు మానభంగం కేసుల 131 అపహరణ కేసులు 75 స్త్రీలను అవమానపరచడం 98 షీ టీం కౌన్సిలింగ్ కేసులు 24 చీటింగ్ కేసులు 3గా నమోదయ్యాయి.ఇక మిస్సింగ్ కేసులు వివరాలోకి వెళ్తే 2024లో కిడ్నాప్ కి గురైన మహిళలు కేసులు నమోదైన సంఖ్య 802 పురుషులు 420 మహిళలు 477 మొత్తం 897 వారి ఆచూకీ కనుగొనబడిన వ్యక్తులు మహిళలు 765 పురుషులు 352 వ్యక్తుల ఆచూకీ కనుగొన్నామన్నారు. పేకాట కేసుల్లో 2024 లో 105 కేసులు నమోదయ్యాయి సీజ్ చేసిన నగదు 21,33,295.00 రూపాయలు మట్కా కేసులు 13 సీజ్ చేసిన నగదు 7,36,030.00 రూపాయలు . గంజాయి కేసులో అరెస్ట్ చేయబడ్డ వ్యక్తులు 2023 లో 33 2024లో 79 మంది వ్యక్తులు అరెస్ట్ చేయబడ్డారు. వీరి ద్వారా గత ఏడాది 1147 కిలోల ఎండు గంజాయి సీజ్ చేశారు. 2024లో 508.71 కిలోల ఎండు గంజాయి సీజ్ చేశారు . నల్లమందు ఆల్ప్రోజోలం హేరయిన్ వంటివి 14,038 కిలోలు సిట్ చేశారు . గత ఏడాది 36.5 కిలోలు సీజ్ చేశారు.మొత్తం 522.748 కిలోలు సీజ్ చేసినట్లు చెప్పారు.అక్రమ రేషన్ పిడి ఎస్ కేసులు గత ఏడాది 6645 క్వింటాలు 66 కేసులు 2024లో 15139, క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 85 కేసులు నమోదు చేశారు .

ఇసుక అక్రమ రవాణా 2023లో 23 కేసులు 2024లో 45 కేసులు నమోదు చేశారు.సైబర్ క్రైమ్ కేసులు 2023లో 323 2024 లో 793 బైండోవర్ కేసెస్ 2024 లో 200936 కేసులు నమోదు చేయగా రిమాండ్ కి తరలించిన వారి సంఖ్య 5074 జిల్లాలో సీసీ కెమెరాలు ప్రారంభించినవి 6872 2023లో 739 మొత్తం 7611 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.లోక్ అదాలత్ లో కేసులు 2024లో 1845 కేసులను పరిష్కరించారు.జిల్లా పోలీస్ సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని సిబ్బంది వెల్ఫేర్ విషయంలో దర్బా ర్లు ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరిగిందన్నారు. నూతన కానిస్టేబుల్స్ కు వీక్లీ పెరేడ్ నిర్వహిస్తూ వివిధ విభాగాల గురించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లాలో శాంతి భద్రతల కొరకు ఎల్లప్పుడూ పోలీస్ లు అండగా ఉంటారని అదేవిధంగా ఏదైనా సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచనలు ఇస్తూ రానున్న నూతన సంవత్సరం ప్రజలందరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

### రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న సర్పంచ్‌లు

హైదరాబాద్: పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లంతా మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడ్డ సర్పంచ్‌ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కొందరి సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక వేధింపులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇక మాజీ సర్పంచ్‌లను మభ్యపెట్టకుండా.. వీలైనంత త్వరగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, గణేష్, నవీన్ కుమార్, పల్లె వెంకటేశం, సంఘం రాష్ట్ర నాయకులు ప్రణీత్ చంద్, బాషబోయిన ఉప్పలయ్య, లాగ్గాని రమేశ్, పూర్ణ చందర్ గౌడ్ రాష్ట్ర కమిటి తదితరులు పాల్గొన్నారు.




## హస్నాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అసాంఘిక కార్యకలాపాలు

**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 27(డైలీ రిపోర్ట్):**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామపంచాయతి కార్యాలయంలో అధికారపార్టీకి చెందిన నాయకులు రాత్రి హుర్స్ ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి సర్కార్ గందం నిర్వహించడంతో కార్యాలయంలో కొందరు అధికారపార్టీ నాయకులు మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఇంకొందరు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వం ప్రజాపాలన అని గొప్పలు చెబుతున్నప్పటికి స్థానిక అధికారపార్టీ నాయకులకు మాత్రం తమకేమీ పట్టనట్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్మికులపై దాబాయిస్తూ వారిని వెల్లగొట్టి కార్యాలయంలో మద్యం సేవించి అసంఘీక కార్యకలాపాలు కొనసాగించిన నాయకులపై పంచాయతీ కార్యదర్శి మరియు మండల అధికారులు కార్మికులను విచారించి నాయకులపై పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇస్తారా లేక నాయకులకు ఊడిగం కాస్తార అనే నిర్ణయన్నీ వేచి చూడాల్సిందే...



## శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ నూతన పాలక మండలి నియామకం

**డిసెంబర్ 27(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ నూతన పాలక మండలి చైర్మన్ గా కులకర్ణి ప్రభాకర్ రావు, కమిటీ సభ్యులుగా గువ్వ భీమన్న, పెద్దబగిలి బసంత్ రావు,ఉప్పరి విఠల్,బేగారి కృష్ణవేణి,బోయిని నర్సయ్య,జొన్నడా దత్తు రెడ్డి,ఎక్స్ అఫిషియో మెంబర్ గా టేకురి వీరయ్య స్వామిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ జీఓ ను విడుదల చేయడం జరిగింది.

## మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల మా నివాళులు అర్పిస్తున్నట్లు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర

**డిసెంబర్ 27(డైలీ రిపోర్ట్):** దేశ ఆర్థిక,పరిపాలన రంగంలో అనేక సంస్కరణలు తెచ్చి భారత దేశం ప్రపంచ అగ్ర దేశలతో పోటీ పడేలా తన దైన ముద్ర వేసిన మాజీ భారత ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ గారు ప్రధాన మంత్రి గా ఉన్న సమయంలో తెచ్చిన ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, గృహ హింస నిరోధక చట్టం, విద్య హక్కు చట్టం ఆహార భద్రత చట్టం , అను ఒప్పొందము తెలంగాణ రాష్ట ఏర్పాటు బిల్లు డా. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి గా ఉన్న సమయంలో వచ్చాయని భారత దేశ పరిపాలన రంగంలో మన్మోహన్ సింగ్ తెచ్చిన సమస్కరణలు దేశంలోని నీరు పేద,సామాన్య మధ్య తరగతి ప్రజల ఆర్థిక, సామాజిక, పురోగతి కి వారి సేవలు దోహదం చేశాయని డా మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల మా నివాళులు అర్పిస్తున్నట్లు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తెలిపారు.

## హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన గోపరాజు

### అభినందనలు తెలిపిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్



గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర

**డిసెంబర్ 27(డైలీ రిపోర్ట్):** హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన గోపరాజుకు అభినందనలు తెలిపిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి జరిగిన ఎన్నికలలో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోపరాజును తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు తెలంగాణ రాష్టంలోని హౌసింగ్ సొసైటీ లను ఒకే వేదిక పైకి తీసుకువచ్చుటకు కలిసి కృషి చేయలన్నారు హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి నూతనంగా ఎన్నికైన పాలక మండలి సభ్యులకు వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ పాలక మండలి తరుపున ప్రత్యకంగా శుభాకాంక్షలు తెలిపారు



## రాయికోడ్ లో శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య మరియు రాయికోడ్ మండలం కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ ఆర్థికవేత్తగా, ఆర్బీఐ గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా వారు అందించిన సేవలను స్మరించుకున్నారు.దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందన్నారు. వారి మరణం దేశానికి తీరని లోటు అన్నారు. మన్మోహన్ సింగ్ దేశ ప్రధాని గా పనిచేసిన కాలంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు మార్గదర్శకంలో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కిందన్నారు.ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ గారికి దక్కిందన్నారు.దివంగత నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆత్మ శాంతించాలని కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆయన ఫోటోకి సంతాపం తెలిపారు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య, మండలం పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, వీరభద్రేశ్వర టెంపుల్ నూతన చైర్మన్ సతీష్ కులకర్ణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదారినాథ్, యేసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, నాయకులు, డాక్టర్ వెంకటేశం, నాగ్వార్ జ్ఞానయ్య ముదిరాజ్,ఇటికెపల్లి ఆగమయ్య, తదితరులు పాల్గొని సంతాపం ప్రకటించారు..



# ఇవెంట్‌లో సందడి చేసిన అభిషేక్.. ఐశ్వర్య

బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీ కపుల్స్‌లో టాప్‌లో ఉంటారు అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్. సిల్వర్ స్క్రీన్‌పై పలు సినిమాల్లో మెరిసిన ఈ ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారని తెలిసిందే. వీరి కూతురు ఆరాధ్య. అయితే ఐష్-అభిషేక్ విడిపోతున్నారంటూ సోషల్ మీడియాలో కొన్నాళ్లుగా పుకార్లు షికారు చేస్తున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవల జరిగిన అనంత్ అంబానీ వెడ్డింగ్ ఈవెంట్‌కు ఐశ్వర్యారాయ్ తన కూతురుతో కలిసి సింగిల్‌గా హాజరవడంతో.. ఐష్ అత్తవారింట్లో మనస్పర్థలు రావడం కారణంగా తన భర్త అభిషేక్ బచ్చన్ ఇంటి నుంచి బయటకు వచ్చి విడిగా ఉంటోందంటూ వార్తలు హల్ చల్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభిషేక్ బచ్చన్ ఓ ఇంటర్వ్యూలో తన వెడ్డింగ్ రింగ్‌ను చూపిస్తూ.. క్షమించండి.. నేనిప్పటికీ పెళ్లి చేసుకునే ఉన్నా.. అంటూ రిప్లై ఇచ్చి విడాకుల రూమర్లకు చెక్ పెట్టేశాడు. అయితే ఆరాధ్య ముంబై ధీరూభాయ్ అంబానీ స్కూల్‌లో చదువుతుండగా.. తాజాగా ఈ స్కూల్ వార్షికోత్సవంలో బీటౌన్ సెలబ్రిటీలు సందడి చేశారు. ఈ గ్యాంగ్‌లో అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్ కలిసి కనిపించారు. ఈ స్టార్ కపుల్ హాయిగా నవ్వుతూ కనిపించారు. అమితాబ్ బచ్చన్ కూడా ఈవెంట్‌లో సందడి చేశారు. మొత్తానికి ఐష్-అభిషేక్ కలిసి కనిపించి తమపై వస్తున్న పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని వైవాహిక జీవితాన్ని సాఫీగా కొనసాగిస్తున్నారని తాజా ఫొటోలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.



# సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్

## ఎన్‌కెఆర్ 21లో పాత్ర ఏంటోమరీ..?

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే 21 అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో అశోక్ వర్ధన్ ముప్పు, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం మేకర్స్ ఏకంగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందట.




# అమరన్‌కు అవార్డుల పంట..

ఉత్తమ నటుడిగా విజయ్‌సేతుపతి

కోలీవుడ్ నుంచి తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్‌డమ్ సంపాదించుకున్న వారిలో లీడింగ్‌లో ఉంటారు విజయ్ సేతుపతి, సాయిపల్లవి. సినిమా సినిమాకు తమ పర్‌ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేయడం ఈ స్టార్ యాక్టర్ల స్పెషాలిటీ. తాజాగా ఇద్దరు ఉత్తమ నటులుగా అవార్డులు అందుకుని వార్తల్లో నిలిచారు. 22వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ డిసెంబర్ 19న ముగిసింది. ఈవెంట్‌లో వివిధ కేటిగిరీల్లో అవార్డులను ప్రదానం చేశారు. సాయిపల్లవి ఇటీవలే అమరన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ చిత్రానికి ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. ఈ మూవీ ఉత్తమ చిత్రం, ఉత్తమ సినిమాటోగ్రఫీ విభాగాల్లో అవార్డులు అందుకుంది. మరోపైపు విజయ్ సేతుపతి మహారాజ చిత్రానికి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు. వీరితోపాటు పలు సినిమాలకు వివిధ విభాగాల్లో అవార్డులు దక్కాయి.

అవార్డ్ విజేతలు..

అమరన్ :

ఉత్తమ ఎడిటర్: ఫిలోమిన్ రాజ్

ఉత్తమ సంగీత దర్శకుడు: జీవీ ప్రకాశ్ కుమార్

మహారాజ :

ఉత్తమ నటుడు: విజయ్ సేతుపతి

ఉత్తమ రచయిత: నిథిలన్ స్వామి నాథన్

ఉత్తమ సహాయ నటి: దుషారా విజయన్ (వెట్టైయాన్)

ఉత్తమ దర్శకుడు (స్పెషల్ జ్యూరీ అవార్డ్) : పా రంజిత్ (తంగలాన్)

ఫేవరేట్ యాక్టర్ అవార్డ్ : అరవింద్ స్వామి

# పుష్ప-2కు ఆ రెండు సినిమాలే టార్గెట్



## ఇప్పటి వరకు రూ.1508 కోట్ల గ్రాస్ దాటిన పుష్ప-2

భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్త్ఇండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది. పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.



# ప్రైవేసీ ఇవ్వండి : విజయ్‌దేవరకొండ

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ గురించి ఎప్పుడు ఏదో ఒక వార్త ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ప్రస్తుతం విజయ్ డేటింగ్ లైఫ్ గురించి అనేక వార్తలు ప్రచారమవుతున్న నేపథ్యంలో ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చాడు. తన పర్సనల్ విషయాలు గురించి వెల్లడించేందుకు సరైన టైమ్ చూసుకొనే వాస్తవాలు మాట్లాడుతా అన్నారు. ఇంకా ఏం చెప్పారంటే.. రీసెంట్‌గా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ… "నేను ప్రజల ముందున్న వ్యక్తినే. నాకు సంబంధించిన విషయాలు అందరికి తెలుసుకోవాలనే ఆసక్తి సహజమే. కానీ, నా జీవితంలో ఓ ప్రత్యేక సమయం వచ్చినప్పుడు మాత్రమే వాటిని పంచుకుంటాను పబ్లిక్ ఫిగర్‌గా ఉండటం వల్ల చాలా వార్తలు వస్తాయి. వాటిని నేను సాధారణంగానే స్వీకరిస్తాను. అవి నా దృష్టిలో కేవలం వార్తలుగానే ఉంటాయి. అపారమైన ప్రేమ ఉంటే, దాని వెంట బాధ కూడా తప్పదు. ప్రేమించడం అంటే బాధను కూడా పంచుకోవడం. తగిన సందర్భంలో, సరైన కారణంతోనే విషయాలను పంచుకుంటా" అని ఆయన క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం విజయ్.. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి, రవి కిరణ్ కోలా, రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ మూడు సినిమాలు చేయనున్నాడు. ఇక 14 కథ విషయానికొస్తే.. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కనుంది. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దాని మీద 'ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్' అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు.

# 'ముఫాసా' ది లయన్ కింగ్' సరికొత్త రికార్డు



సోషల్ మీడియా ట్రెండ్స్‌లో మహేష్ బాబు ఫ్యాన్స్ అందరి హీరోల అభిమానుల కంటే ముందుంటారు. అలాగే టికెట్స్ బుకింగ్స్, కలెక్షన్స్ విషయంలోను కొత్త హిస్టరీలను ఎప్పటికప్పుడు కొత్తగా సృష్టిస్తూనే ఉంటారు. ప్రస్తుతం మహేష్ సినిమా ఏది రిలీజ్ లేకపోయినప్పటికీ బాబు ఫ్యాన్స్ సరికొత్త రికార్డ్ సృష్టించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కించిన 'ముఫాసా' ది లయన్ కింగ్' నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. ఇంగ్లీష్ వెర్షన్ కి ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులువాయిస్ అందించగా హిందీలో షారుఖ్ ఖాన్ తన గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో మహేష్ బాబు, సత్యదేవ్, బ్రహ్మానందం, అలీ తదితరులు వాయిస్ అందించిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ లో ఈ మూవీ ఉదయం 8 గంటల షో హౌస్ ఫుల్ అయ్యింది. అయితే ఈ సినిమాకి ఇండియాలోని అన్ని థియేటర్ల కన్న ముందే ఫుల్ కావడం విశేషం. ఇది కంప్లీట్‌గా మహేష్ బాబు ఫ్యాన్స్ డామినేషన్. కేవలం వాయిస్‌కే కటౌట్లు పెట్టి, హౌస్ ఫుల్స్‌తో రికార్డులు నెలకొల్పుతున్న మ్యాడ్‌నెస్ ఆయన అభిమానులకు మాత్రమే సొంతం. మరోవైపు మహేష్, రాజమౌళి సినిమా జనవరి ద్వితీయార్థంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి షూటింగ్ మొదలుపెడతారు. ఇప్పటికే ఏర్పాటు జరుగుతున్నాయి. అయితే రాజమౌళి స్క్రిప్ట్ విషయంలో ఇంకాస్త సమయం తీసుకోబోతున్నారని, ఏప్రిల్ వరకూ షూటింగ్ మొదలు కాదని అనుకున్నారు. అయితే జనవరిలోనే ఈ సినిమా ప్రారంభానికి శ్రీకారం చుట్టడం అభిమానులకు కాస్త ఆశ్చర్యంగా ఉంది.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707